క్లుప్తంగా

5న బీసీ సంక్షేమ సంఘ కార్యవర్గ ప్రమాణ స్వీకారం



ఆహ్వాన పత్రాలను ఆవిష్కరిస్తున్న కేసన శంకరరావు

ఒంగోలు: బీసీ సంక్షేమ సంఘం జిల్లా, నగర నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం కార్యక్రమ కాన్ని నవంబరు 5న ఒంగోలు ఎన్టీఆర్ కళాక్షేత్రంలో నిర్వహిస్తున్నట్లు సంఘ రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు తెలిపారు. శనివారం స్థానిక సంఘ కార్యాలయంలో ఆయన ప్రమాణ స్వీకారానికి సంబంధించిన ఆహ్వాన కరపత్రాలను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా బీసీలు తరలివచ్చి సభను జయప్రదం చేయాలని కోరారు. జిల్లా గౌరవ అధ్యక్షులుగా గోనుగుంట బ్రహ్మానందశర్మ, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా బలగాని ఆంజనేయులు, బెల్లంకొండ నాగరాజులు నియమితులైనట్లు తెలిపారు. నూతన జిల్లా అధ్యక్ష, కార్యదర్శులతోపాటు షేక్ అజీర్, శేషమ్మ, మోటే భాస్కర్, పందీటి శ్రీనివాసరావు, షేక్ షఫీ, మాచవరపు నాగాంజనేయులు, శ్రీలలిత, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

ఒంగోలు: ప్రభుత్వంలో విలీనమైన ఎయిడెడ్ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని ఏపీ టీచర్స్‌గిల్డ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సీహెచ్ ప్రభాకరరెడ్డి కోరారు. ఈమేరకు వారు శుక్రవారం స్థానిక డీఈవో కార్యాలయంలో ఏడీ సురేఖావాణిని కలిసి వినతిపత్రం అందించారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



వ్యాసరచన పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

చీమకుర్తి: డిజిటల్ ఇండియా న్యూ ఇండియా కార్యక్రమంలో భాగంగా పోస్టల్ డిపార్టుమెంట్ ఆధ్వర్యంలో చీమకుర్తిలో శుక్రవారం విద్యార్థులకు లెటర్ రైటింగ్ క్యాంపెయిన్‌పై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. 2023–24 ఆర్థిక సంవత్సరంలో హోల్డింగ్ నేషనల్ లెవల్ దాయ్ అకార్ కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ప్రతిభ ప్రదర్శించిన విద్యార్థులను విజేతలుగా ఎంపిక చేసి పోస్టల్ డిపార్టుమెంట్ అధికారులు వాసుబాబు, మస్తాన్‌వలి చేతుల మీదుగా బహుమతులు అందించారు.

అమ్మవారి కలశం రూ.1.65 లక్షలు



కలశంతో అశోక్ దంపతులు

బేస్తవారిపేట: స్థానిక వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో తొమ్మిది రోజులు ప్రత్యేక పూజలు చేసిన కలశానికి వేలం పాట నిర్వహించారు. ఆలయ శాశ్వత ధర్మకర్త బొంతల లక్ష్మణ స్వామి గుప్తా అల్లుడు విశ్వనాథుల అశోక్ రూ.1.65 లక్షలకు వేలం పాటలో కలశాన్ని దక్కించుకున్నారు. అశోక్‌కు శాలువ, పూలమాలలతో సన్మానం చేసి కలశాన్ని ఆలయ కమిటీ సభ్యులు అందజేశారు. ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు జక్కా కుమార్, ధర్మకర్త బొంతల లక్ష్మణస్వామి పాల్గొన్నారు.

రెండు కిలోల వెండి బహూకరణ

స్థానిక వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో విజయపతాకం కోసం జరిగిన వేలం పాటలో రెండు కిలోల వెండిని చేయించేందుకు కటకం రామకృష్ణయ్య సతీమణి సత్యావతి పాట పడారు. ఆలయ కమిటీ సభ్యులు, ప్రధాన అర్చకులు శాలువా, పూలమాలలతో సత్యావతిని సన్మానించారు.

ఏకేయూ రిజిస్ట్రార్ హరిబాబుకు అవార్డు



అవార్డు అందుకుంటున్న ఏకేయూ రిజిస్ట్రార్ హరిబాబు

ఒంగోలు: ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ బి.హరిబాబు శుక్రవారం అహ్మదాబాద్‌లోని సైన్స్ సిటీలో జరిగిన కార్యక్రమంలో పీజీ కెమిస్ట్రీ టీచర్స్ అవార్డు –2023ని అందుకున్నారు. జాతీయ స్థాయిలో ఈ కార్యక్రమాన్ని గుజరాత్‌లోని కెమిస్ట్రీ టీచర్స్ అసోసియేషన్ శుక్రవారం నిర్వహించింది. హరిబాబు ఈ అవార్డును పద్మశ్రీ ప్రొఫెసర్ డాక్టర్ జీడీ యాదవ్ చేతులమీదుగా అందుకున్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షతో అందరికీ ఆరోగ్యం



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ వెంకటేష్

ఒంగోలు టౌన్: అత్యంత ఖరీదైన కార్పొరేట్ వైద్యాన్ని నిరుపేద, మధ్యతరగతి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్షను ప్రారంభించిందని నగరపాలక సంస్థ కమిషనర్ ఎం. వెంకటేశ్వరరావు తెలిపారు. శుక్రవారం నగరంలోని తూర్పు క్రిస్టియన్ పాలెం, రాజీవ్ నగర్, దేవుని చెరువు, గుడిమెళ్లపాడు, ఆంజనేయనగర్ సచివాలయాల పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులో మాట్లాడారు. దేవుని చెరువు అంబేడ్కర్ భవన్‌లో వైద్య శిబిరాన్ని ప్రారంభించిన కమిషనర్ ప్రసంగిస్తూ ప్రజలందరికీ ఆరోగ్యం అందించాలన్న సంకల్పంతో నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్షలో బీపీ, షుగర్, కిడ్నీ సమస్యలు, గుండె జబ్బుల పరీక్షలను ఉచితంగా చేస్తున్నట్లు తెలిపారు. వైద్య శిబిరంలో ఇద్దరు జనరల్ ఫిజీషియన్లు, ఒక కార్డియాలజీ స్పెషలిస్ట్, ఒక అప్తమాలజిస్టులు వైద్య సేవలను అందించారన్నారు అవసరమైతే మెరుగైన వైద్య చికిత్సలను చేయించేందుకు తగిన ఏర్పాటు చేయడం జరిగిందని, సమీపంలోని ఆరోగ్య ఆసుపత్రులకు తరలించి నాణ్యమైన వైద్యసేవలు అందించనున్నట్లు చెప్పారు. శిబిరాల్లో ఉచితంగా మందులు ఇవ్వడమే కాకుండా నిరంతర వైద్యం కొనసాగించేలా ప్రభుత్వం సచివాలయ స్థాయిలో చర్యలుత తీసుకుందన్నారు. గుడిమెళ్లపాడు ఆరోగ్య శిబిరంలో వైద్యులతో మాట్లాడిన కమిషనర్ క్యాంపు జరుగుతున్న తీరును పరిశీలించారు. గుడిమెళ్లపాడు సచివాలయ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి ఆరోగ్యశ్రీ యాప్‌ను ప్రతి ఒక్కరూ డౌన్లోడ్ చేసుకునేలా ప్రోత్సాహించాలని ఆదేశాలు ఇచ్చారు. యాప్ ఇన్‌స్టాలేషన్ను రాష్ట్ర స్థాయిలో పరిశీలిస్తున్నారని, గుడిమెళ్లపాడు సచివాలయం పరిధిలో పనితీరు బాగా లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రత్యేక డ్రైవ్ చేపట్టి శనివారం సాయంత్రంలోగా యాప్ ఇన్‌స్టాలేషన్, లాగిన్‌లు పూర్తి చేయాలి స్పష్టం చేశారు. రాజీవ్‌నగర్ సచివాలయ పరిధిలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో డిప్యూటీ మేయర్ వెలనాటి మాధవరావుతో కలిసి పాల్గొన్నారు. సాయంత్రం వరకు క్యాంపులో ఉండి డాక్టర్లు వైద్య సేవలు అందించనున్నారని, జగనన్న ఆరోగ్య సురక్షను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నగర పాలక సంస్థ అధికారులు, వైద్యులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆరోగ్యంగా ఉంటేనే ఆర్థికాభివృద్ధి

కొత్తపట్నం: ఆరోగ్యంగా ఉంటేనే అన్ని పనులు చేసుకుంటూ ఆర్థికంగా ఎదుగుతారని అందుకే రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రవేశ పెట్టిందని తహసీల్దార్ బీవీ రమణారావు అన్నారు. కొత్తపట్నం గ్రామ సచివాలయం –2 పరిధిలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం సర్పంచ్ మాకాని వెంకటశ్రావణి అధ్యక్షతన జరిగింది. తహసీల్దార్ బీవీ రమణారావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంలో రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రవేశ పెట్టిందన్నారు. సొంత వైద్యం చేసుకోవడం వలన అనేక అనార్థాలకు దారితీస్తుందన్నారు. అందుబాటులో ఉన్న ప్రభుత్వ హాస్పిటల్‌కు వచ్చి వైద్యం చేసుకోవాలని సూచించారు. బలమైన తిండి తిని బలంగా ఉంటేనే ఆరోగ్యంగా ఉంటారన్నారు. స్పెషలిస్టు డాక్టర్లచే కీళ్లు, కళ్లు, కిడ్నీ, ఈసీజీ వంటి పరీక్షలు ఉచితంగా చేసుకుని మందులు పంపిణీ చేస్తారని చెప్పారు. ఈవోఆర్డీ ఏ.బాలచెన్నయ్య మాట్లాడుతూ ప్రతి ఇంటికీ వెళ్లే సర్వే చేసి వ్యాధి నిర్ధారించి అప్‌లోడ్ చేస్తారన్నారు. ఉపసర్పంచ్ పురిణి గోపి మాట్లాడుతూ మనకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ వైద్యశాలలకు వెళ్లకుండా అన్‌క్వాలిఫైడ్ ఆర్‌ఎంపీ డాక్టర్లు దగ్గరకు వెళ్లి ఆరోగ్యాన్ని పాడు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశాడు. అందుబాటులో ఉన్న పీహెచ్ సెంటర్లకు వెళ్లి వైద్యం చేసుకోవాలని సూచించారు. ఎంపీటీసీ సభ్యురాలు చలంచర్ల తిరుపతమ్మ మాట్లాడుతూ పేద కుటుంబాలకు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఎంతో మంది ఉపయోగించుకుని ప్రాణాలు దగ్గించుకుంటున్నారని తెలిపారు. డాక్టర్ వైష్ణవి మాట్లాడుతూ ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య కార్డుల కింద రూ.5 లక్షలు ఉచితంగా వైద్యం చేసుకోవచ్చున్నారు. కళ్లజోళ్లు, ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య కార్డులు పంపిణీ చేశారు. డాక్టర్ హేమంత్ కుమార్, పంచాయతీ కార్యదర్శి అల్లెయ్య, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ అనురాధ, బాషా, ఎంఎల్‌హెచ్‌పీ యామిని, మెడికల్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఒంగోలులో క్రికెట్ క్రీడా పండగ



ఒంగోలు జట్టుకు ట్రోఫీ అందజేస్తున్న ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి, పీడీసీసీ బ్యాంక్ చైర్మన్ వైఎం.ప్రసాద్‌రెడ్డి తదితరులు

- మాగుంట రాఘవరెడ్డి ఆలోచనను యువ క్రీడాకారులు స్ఫూర్తిగా తీసుకోవాలి
- ప్రకాశం క్రికెట్ లీగ్ ఉద్దేశం క్రీడానైపుణ్యాలను వెలికితీయడమే
- బహుమతి ప్రదానోత్సవంలో ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి
- విజేతగా నిలిచిన ఒంగోలు జట్టు

ఒంగోలు: సంక్రాంతికి ఒంగోలులో మెగా క్రికెట్ క్రీడా పండగను మాగుంట యూత్‌ఫోర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం అభినందనీయమని, ఈ అవకాశాన్ని యువ క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి సూచించారు. శుక్రవారం స్థానిక పీవీఆర్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో జరుగుతున్న ఒంగోలు నియోజకవర్గస్థాయి ప్రకాశం క్రికెట్ లీగ్ బై మాగుంట ఫైనల్ పోటీని వీక్షించారు. ఈ సందర్భంగా ఒంగోలు హౌసింగ్ బోర్డు జట్టు–కొత్తపట్నం ఫ్రెండ్స్ క్లబ్ జట్ల మధ్య పోటీ జరిగింది. చివరి ఓవర్‌లో 8 పరుగులు చేయాల్సిన తరుణంలో ప్రతి బంతి ఉత్కంఠగా మారింది. కొత్తపట్నం ఫ్రెండ్స్ క్లబ్ జట్టు సభ్యులు నాలుగు పరుగులు మాత్రమే చేయడంతో మూడు పరుగుల తేడాతో ఒంగోలు హౌసింగ్ బోర్డు జట్టు విజేతగా నిలిచింది.

మాగుంట యూత్ ఫోర్స్ అభినందనీయం

అనంతరం జరిగిన బహుమతి ప్రదానోత్సవంలో ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ తన కుమారుడు మాగుంట రాఘవరెడ్డి ఒక వినూత్నమైన ఆలోచనతో యువ క్రీడాకారులు ప్రకాశం జిల్లా నుంచి రాణించాలనే ఉద్దేశంతో మాగుంట యూత్‌ఫోర్స్ ఆధ్వర్యంలో ప్రకాశం క్రికెట్ లీగ్‌ను స్థాపించారని దాని ఉద్దేశ్యాన్ని యువ క్రీడాకారులు స్ఫూర్తిగా తీసుకుని రాణించాలన్నారు. కేవలం ఆటల పోటీల నిర్వహణతో సరిపెట్టకుండా క్రీడాకారులకు అవసరమైన బూట్లు, ట్రాక్ సూట్లు వంటివి కూడా తప్పకుండా అందిస్తామన్నారు. ఆటల పోటీల్లో టీమ్ స్పిరిట్‌ను ప్రదర్శించి చక్కగా పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరినీ ఆయన అభినందించారు. జిల్లాలోని 8 నియోజకవర్గాల్లో పోటీలు జరుగుతుండగా మార్కాపురం, ఒంగోలులో ముగిశాయన్నారు. ఒంగోలు నియోజకవర్గస్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను యూట్యూబ్‌లో లైవ్ రూపంలో అందించడం ద్వారా 45 వేల మంది వీక్షించడం క్రికెట్ పట్ల ప్రజల్లో ఉన్న క్రేజ్‌గా పేర్కొన్నారు.

నగదు బహుమతులు

మొత్తం 32 జట్లు పాల్గొనగా వాటిలో ఉత్తమ బ్యాట్స్‌మెన్‌గా ఆది, ఉత్తమ బౌలర్‌గా నిఖిల్, ఉత్తమ ఫీల్డర్‌గా గంథం గురు, మ్యాన్‌ఆఫ్‌ది సిరీస్‌ను అప్రజ్‌లు గెలుచుకోగా వారికి ట్రోఫీలతో పాటు రూ. 5వేలు చొప్పున నగదు బహుమతి అందించారు. అనంతరం ప్రథమస్థానంలో నిలిచిన ఒంగోలు హౌసింగ్ బోర్డు జట్టుకు రూ. 50వేలు, ట్రోఫీ, ద్వితీయ స్థానంలో నిలిచిన కొత్తపట్నం ఫ్రెండ్స్ క్లబ్ జట్టుకు రూ. 30 వేలు, ట్రోఫీని మాగుంట శ్రీనివాసులురెడ్డి అందించారు. మాగుంట యూత్‌ఫోర్స్ నిర్వాహకులు వెంకటాద్రిరెడ్డి, ప్రకాశం జిల్లా సహకార కేంద్ర బ్యాంకు చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి, బెల్లం సత్యన్నారాయణ, కుప్ప రంగసాయి, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి , స్థానిక సీఐ ఎం.లక్ష్మణ్ తదితరులు క్రీడాకారులను అభినందించారు.

ఎంపీ మాగుంటకు సత్కారం



సూరినాయుడును అభినందిస్తున్న ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి



మాగుంటను సత్కరిస్తున్న ప్రిన్సిపాల్, తదితరులు

ఒంగోలు: ఎంపీ మాగుంటను ఆయన కార్యాలయంలో స్థానిక డీఎస్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కాలేజీ అధ్యాపకులు శుక్రవారం సత్కరించారు. కాలేజీకి నాక్ ఏ ప్లస్ గ్రేడ్ వచ్చిన సందర్భంగా వారు ఎంపీని కలిశారు. ఇటీవల కాలేజీకి ఆ బృందం తనిఖీకి రావడం, ఎంపీ మాగుంట కూడా వారితో కాలేజీకి సంబంధించిన విషయాల గురించి చర్చించిన సంగతి తెలిసిందే. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ డి.కల్యాణి, డాక్టర్ ఎం.శ్రీనివాసరెడ్డి, నాక్ కోఆర్డినేటర్స్ కుసుమకుమారి పాల్గొన్నారు.

మలేషియాలో అక్టోబరు 12 నుంచి 16 వరకు జరిగిన జూనియర్ ఇంటర్నేషనల్ ఖోఖో టోర్నమెంట్‌లో రాష్ట్రం నుంచి పాల్గొని బంగారు పతకం సాధించిన సూరినాయుడును ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి అభినందించారు. శుక్రవారం ఉదయం ఎంపీ కార్యాలయానికి సూరినాయుడుతో పాటు ఖోఖో అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి ఎం.సీతారామిరెడ్డి, అంతర్జాతీయ క్రీడాకారుడు కె.శ్రీనివాసరావు తదితరులు చేరుకుని సూరినాయుడు సాధించిన విజయం గురించి ఎంపీకి వివరించారు. అతను మాగుంట సుబ్బిరామిరెడ్డి, బాచిన నారాయణమ్మ జూనియర్ కాలేజీ తరపున ఈ టోర్నమెంట్‌లో పాల్గొన్నట్లు తెలిపారు.

అంతర్ జిల్లాల టోర్నీ విజేతకు..

అంతర్ జిల్లాల టోర్నీ విజేత, ఒంగోలుకు చెందిన అండర్ 14 క్రికెట్ జట్టును ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి అభినందించారు. పర్చూరులో జరిగిన టోర్నమెంట్‌లో విజేతగా నిలిచిన అనంతరం క్రీడాకారులు స్థానిక పీవీఆర్ గ్రౌండులో మాగుంట వద్దకు వచ్చి గెలిచిన విషయాన్ని వివరించారు. భవిష్యత్తులో కూడా మరిన్ని విజయాలు సాధించాలని ఆశీర్వదించారు.

సంకువారిగుంట (కొత్తపట్నం): పొక్లెన్‌తో పని ఉందని అడగగానే పంపించిన ఒంగోలు పార్లమెంట్ సభ్యుడు మాగుంట శ్రీనివాసులురెడ్డికి సంకువారిగుంట గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. పొక్లెయిన్‌తో ఈతముక్కల ఆర్అండ్‌బీ రోడ్డు నుంచి సంకువారిగుంట వరకు తారు రోడ్డు ఇరుపక్కల చిల్ల చెట్లు తొలగించడం, గ్రామంలో ఉన్న రెండు చెరువుల కట్టల మీద చిల్ల చెట్లు తొలగించడం, గ్రామంలో చిల్ల చెట్లు తొలించడం జరిగిందన్నారు. సహకరించి పోత్సహించిన ఎంపీపీ లంకపోతు అంజిరెడ్డి, జిల్లా అగ్రికల్చర్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ ఆళ్ళ రవీంద్రరెడ్డి, దుగ్గిరాల విజయకుమార్, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. తానికొండ కొండలరావు, సుదర్శి బాలకోటయ్య, పి.కొండలరావు, ఎం బాబు, సీహెచ్ ప్రేమ్, చంద్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి

మద్దిపాడు: రోడ్డు ప్రమాదంలో మోటార్ సైకిల్ పైనుంచి జారిపడి గాయాలై గుంటూరులో చికిత్స పొందుతున్న వ్యక్తి శుక్రవారం మృతిచెందాడు. మండలంలోని గుండ్లాపల్లి గ్రామంలో నివాసం ఉంటున్న కొనతం విజయభాస్కర్ (40) ఈ నెల 25వ తేదీ సంతనూతలపాడు మండలం రుద్రవరం గ్రామానికి వ్యక్తిగత పనిపై వెళ్లి సాయంత్రం 6.30 గంటల సమయంలో తిరిగి గుండ్లాపల్లి వస్తున్నాడు. కొప్పాల సెంటర్ సమీపంలోకి వచ్చే సమయంలో మోటార్ సైకిల్ పైనుంచి జారి పడటంతో తలకు బలమైన గాయాలయ్యాయి. అతనిని 108లో ఒంగోలులోని వెంకట రమణ ఆస్పత్రికి తరలించగా, అక్కడ ప్రథమ చికిత్స చేసి మెరుగైన వైద్యం కోసం గుంటూరు సిఫార్సు చేశారు. అతని భార్య మల్లీశ్వరి గుంటూరులోని ప్రైవేట్ కార్పొరేట్ ఆస్పత్రికి తీసుకెళ్లగా, వారు గుంటూరు జీజీహెచ్‌కి సిఫార్సు చేశారు. జీజీహెచ్‌లో చికిత్స పొందుతున్న విజయభాస్కర్.. శుక్రవారం తెల్లవారుజామున మృతిచెందగా.. ఆస్పత్రి వైద్యులు మద్దిపాడు పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించారు. ఆ మేరకు ఏఎస్ఐ రమేష్‌కృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు

- కుటుంబ సమేతంగా హాజరైన సబ్ కలెక్టర్



పూజలు చేస్తున్న సబ్ కలెక్టర్ దంపతులు

త్రిపురాంతకం: శ్రీపార్వతి సమేత త్రిపురాంతకేశ్వర స్వామి ఆలయం, శ్రీబాలాత్రిపురసుందరీదేవి ఆలయంలో సబ్ కెలెక్టర్ సేతు మాధవన్ దంపతులు శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. త్రిపురాంతకం వచ్చిన సబ్ కలెక్టర్ సేతు మాధవన్ దంపతులు స్వామి వారి ఆలయంలో అభిషేకం, అమ్మవారి ఆలయంలో కుంకుమార్చనలు చేశారు. పండితులు విశ్వనారాయణశాస్త్రి, ప్రసాదశర్మలు ఆశీర్వచనం అందించగా ఈఓ చెన్నకేశవరెడ్డి ప్రసాదాలు అందించారు. వీరి వెంట తహసీల్దార్ వి.కిరణ్, డిప్యూటీ తహసీల్దార్ భ్రమరాంబ, ఆర్ఐ హరి ఉన్నారు.

మిస్సింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి



అహోబిలంలో వివరాలు తెలుపుతున్న ఏఎస్సై మునాఫ్

మార్కాపురం: జిల్లాలోని పలు పోలీసు స్టేషన్ల పరిధిలో వివిధ కారణాలతో 2018 నుంచి ఇప్పటి వరకు మిస్సింగైన వ్యక్తులపై పోలీసులు దృష్టిసారించారు. ఎస్పీ మలికాగర్గ్ ఆదేశాలతో అదనపు ఎస్పీ శ్రీధర్‌రావు ఆధ్వర్యంలో నాలుగు ప్రత్యేక బృందాలు ఏర్పాటయ్యాయి. ఇందులో మార్కాపురం పట్టణ పోలీసు స్టేషన్ నుంచి వెళ్లిన పోలీసు అధికారుల బృందం మన జిల్లాతోపాటు కర్నూలు జిల్లాలోని అహోబిళం, మహానంది, మంత్రాలయం, బ్రహ్మంగారి మఠం తదితర ప్రాంతాల్లో గత రెండు రోజులుగా మకాంవేసి వివరాలు సేకరిస్తున్నారు.

కేసీసీ లోన్లతో ఆర్థిక అభివృద్ధి



మత్స్యకారులకు కేసీసీ లోన్లపై అవగాహన కల్పిస్తున్న జేడీ చంద్రశేఖరరెడ్డి

కె. పల్లెపాలెం (కొత్తపట్నం): మత్స్యకారులు కేసీసీ లోన్లు తీసుకోవడం వలన ఆర్థికంగా ఎదుగుతారని మత్స్యకార జేడీ ఆవుల చంద్రశేఖరరెడ్డి అన్నారు. స్థానిక తుఫాన్ షల్టర్‌లో శుక్రవారం మత్స్యకారులకు కేసీసీ లోన్లుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ నాబార్డ్ వారి సహకారంతో మత్స్యకారులకు రుణ సదుపాయం చేస్తారని తెలిపారు. బోట్లు, వలలు రిపేర్లు, కొత్త బోట్లు, వలలకు లోన్లు ఇస్తామని చెప్పారు. రూ.1.60 లక్షలు బ్యాంక్ నుంచి ఎటువంటి జామిన్ లేకుండా ఇస్తారని, అవసరమైన వారికి రూ.5 లక్షల వరకు ఇస్తారని తెలిపారు. ఎల్‌డీఎం ఇఫాన్ బాషా మాట్లాడుతూ సిబిల్ కూడా సక్రమంగా ఉంటే లోన్లు ఇస్తారని చెప్పారు. రూ.458 ప్రీమియం చెల్లిస్తే జన సురక్ష పథకం వర్తిస్తుందని చెప్పారు. నాబార్డ్ డీడీఎం రవికుమార్ మాట్లాడుతూ మత్స్యకారులకు కావాల్సిన లోన్లకు నాబార్డ్ ద్వారా ఇస్తామని చెప్పారు. కెనరా బ్యాంక్ మేనేజర్ సురేష్, ఇండియన్ బ్యాంక్ మేనేజర్లు, గొల్లపోతు నాగార్జున, ఎఫ్‌డీవో ఆష, వెంకటేశ్వర్లు, కృష్ణారావు, సాగర్ మిత్రలు పాల్గొన్నారు.

కళ్యాణ మండపానికి స్థలం కేటాయించాలి



అర్జీ ఇస్తున్న ఎంపీపీ, వైఎస్సార్ సీపీ కన్వీనర్

త్రిపురాంతకం: టీటీడీ కళ్యాణ మండపం మంజూరైనందున దానికి సంబంధించిన స్థలం కేటాయించాలని కోరుతూ కలెక్టర్ దినేష్‌కుమార్‌కు ఎంపీపీ కోట్ల సుబ్బారెడ్డి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ఎస్.పోలిరెడ్డి అర్జీ అందించారు. త్రిపురాంతకం స్పందన కార్యక్రమం వద్ద కలెక్టర్‌ను కలిసిని ప్రముఖులు స్థల రికార్డులు పరిశీలించి మంజూరుకు వెంటనే తగిన ఆదేశాలు జారీ చేయాలని కోరారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో బీసీ సెల్ జిల్లా కార్యదర్శి ఆర్‌వీ పిచ్చయ్య, పార్టీ నాయకులు నక్కా చిన్న త్రిపురారెడ్డి, సుబ్రహ్మణ్యం కలెక్టర్‌ను కలిసి అర్జీ అందజేశారు. స్థలం కేటాయింపును పరిశీలించాలని తహసీల్దార్ వి.కిరణ్‌ను ఆదేశించారు.

విద్యాభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్న జగనన్న



వంట పాత్రలు పంపిణీ చేస్తున్న అధికారులు, నాయకులు

యర్రగొండపాలెం: విద్యాభివృద్ధికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎనలేని ప్రాధాన్యం ఇస్తున్నారని ఎంపీపీ దొంతా కిరణ్‌గౌడ్ అన్నారు. శుక్రవారం స్థానిక ఆర్టీటీ ఆడిటోరియంలో మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు వంట పాత్రలను ఆయన అందచేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గతంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునేందుకు పిల్లలు వెళ్లేవారు కాదని, విద్యా విధానంలో జగనన్న తీసుకొచ్చిన పెనుమార్పులతో ప్రతి ప్రభుత్వ పాఠశాల ప్రభుత్వ స్కూళ్లకు దీటుగా తీర్చిదిద్దారని, ప్రతి పాఠశాలలో ఇంగ్లిష్ మీడియం ప్రవేశ పెట్టారని పేర్కొన్నారు. పాఠశాలలో చేరిన ప్రతి విద్యార్థికి అన్ని వసతులు కల్పించామని, ఉచితంగా పుస్తకాలు, యూనిఫాం, మంచి పౌష్టికాహారం అందచేస్తున్నారని పేర్కొన్నారు. జెడ్పీటీసీ చేదూరి విజయభాస్కర్, పార్టీ మండల అధ్యక్షుడు కె.ఓబులరెడ్డి, సచివాలయాల మండల కన్వీనర్ సయ్యద్ జబీవుల్లా, సర్పంచ్ ఆర్.అరుణాబాయి, ఎంఈవోలు ఆంజనేయులు, మల్లానాయక్ పాల్గొన్నారు.

రక్తదానం చాలా ఉన్నతమైనది



రక్తదానం చేసిన ఎస్సైకి పండ్లు అందిస్తున్న డీఎస్పీ వీరరాఘవ రెడ్డి, సీఐ నాయక్

మార్కాపురం: రక్తదానం అనేది గొప్ప సహాయమని డీఎస్పీ జి. వీరరాఘవరెడ్డి అన్నారు. పోలీసు అమరవీరుల వారోత్సవాల సందర్భంగా శుక్రవారం మార్కాపురం పట్టణ పోలీసు స్టేషన్ ఆవరణలో పోలీసు అధికారులు, సిబ్బంది విద్యార్థులు, ఆటో డ్రైవర్లు, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు సిబ్బంది ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. శుక్రవారం మార్కాపురం, యర్రగొండపాలెం సర్కిళ్ల పరిధిలో కూడా రక్తదానం నిర్వహిస్తున్నామని, సహకరిస్తున్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు చెబుతున్నామన్నారు. ఎస్సైలు సువర్ణ, వెంకటేశ్వర నాయక్, ట్రాఫిక్ ఎస్సై కృష్ణుడు, ఏఎస్సై శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు మేనేజర్ శ్రీనివాస్, కృష్ణ సిబ్బంది పాల్గొన్నారు. పట్టణ ఎస్సై కోటేశ్వరరావు రక్తదానం చేసి సిబ్బందిని ప్రోత్సహించారు.

పోలీసుస్టేషన్‌లో రక్తదాన శిబిరం

యర్రగొండపాలెం: పోలీసు అమరవీరుల వారోత్సవాల సందర్భంగా శుక్రవారం స్థానిక పోలీసుస్టేషన్‌లో సీఐ మారుతీకృష్ణ, ఎస్ఐ జి.కోటయ్యల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా యర్రగొండపాలెం, పుల్లలచెరువు, పెద్దారవీడు, పెద్దదోర్నాల మండలాలకు చెందిన 53 మంది యువకులు రక్త దానం చేశారు. ఆయా మండలాల ఎస్ఐలు శ్రీహరి, రాజ్‌కుమార్, అంకమరావు పాల్గొన్నారు.

తెగుళ్లతో అప్రమత్తంగా ఉండాలి

తాళ్లూరు (ముండ్లమూరు): మండలంలో మిరప సాగు చేసిన రైతులు తెగుళ్లతో అప్రమత్తంగా ఉండాలని వ్యవసాయాధికారి ప్రసాదరావు తెలిపారు. మండలంలోని రజానగరం, తాళ్లూరు గ్రామాల్లో ఆయన శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 924 ఎకరాల్లో మిరప సాగు చేసినట్లు పేర్కొన్నారు. మిరప సాగులో ఎకరాకు 100 బంతి, కొత్తిమీర, ఉల్లి, ఆముదం మొక్కలు నాటాలన్నారు. తద్వారా తెల్లదోమ, తామర పురుగుల నుంచి బెడద తగ్గుతుందన్నారు. తెగుళ్ల నివారణకు వేప నూనె పిచికారీ చేసుకోవాలన్నారు. ఆయన వెంట వీఏఏలు నాగరాజునాయక్, అశోక్, రైతులు ఉన్నారు.